# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

రామసముద్రం, నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, ఒంటిమిట్ట మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి

అన్నమయ్య

సోమవారం 14 ఏప్రిల్ 2025 : పేజీలు 8


# హార్సిలీ హిల్స్‌లో తెలుగు తమ్ముళ్ల డిష్యుం డిష్యుం...

**-జిల్లా ఇంఛార్జి మంత్రి ఎదుట తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ**

**- పర్యటన మధ్యలోనే వెళ్లిపోయిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**





**- తంబళ్లపల్లిలో తారాస్థాయికి చేరిన వర్గపోరు**



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ :** ఎక్కడైనా ప్రత్యర్థి పార్టీ నాయకత్వం నాయకులు,కార్యకర్తలు గొడవ పడడం సర్వసాధారణం.అయితే తంబళ్లపల్లి నియోజకవర్గంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది.అక్కడ తెలుగుదేశం పార్టీలోనే మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ వర్గం, జయచంద్రా రెడ్డి వర్గం తరచూ గొడవలు పడడం పార్టీకి తలనొప్పిగా మారింది.అన్నమయ్య జిల్లా ఇంఛార్జి మినిస్టర్ బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గంలో పర్యటించారు.ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు పార్టీ కార్యకర్తలు,నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి జోన్ ఫోర్ సిడి యాప్ ఇంచార్జ్ దీపక్ రెడ్డి,అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు

మిగతా 2లో





## అశ్వవాహనంపై శ్రీ కోదండరామస్వామి దర్శనం

**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి 7 గంటలకు అశ్వవాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. వాహనసేవ ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.స్వామి అశ్వవాహనం అధిష్టించి భక్తులకు కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తున్నారు. తన నామ సంకీర్తనతో కలిదోషాలకు దూరంగా ఉండమని ప్రబోధిస్తున్నారు. వాహన సేవలో డిప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

**-వైద్య శిబిరంలో మెరుగైన వైద్య సేవలు అందించిన డాక్టర్లను సన్మానించిన మంత్రి**

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



2

సూర్య
www.suryaa.com
సోమవారం
14 ఏప్రిల్ 2025

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి పలువురికి గాయాలు



**రామాపురం మేజర్ న్యూస్:** మండలములోని, బండపల్లి గ్రామము, రాయచోటి-కడప ఎన్.హెచ్ 40 రోడ్డు లో ఎస్సార్ పెట్రోల్ బంక్ విఆర్ స్కూల్ వద్ద టీవీఎస్ ఎక్సెల్ AP04 AB 3151లో ప్రయాణిస్తున్న షేక్ గౌస్ మోద్దీన్, వయసు 57 సం,లు, తండ్రి లేట్ సిల్లార్ సాబ్, తన భార్య షేక్ గులాబ్ జాన్, కొడుకు మహమ్మద్ అనస్ ప్రయాణిస్తుండగా వెనుక వైపున వస్తున్న మోటార్ సైకిల్ రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనం AP40 FC 7187 నడుపుతున్న వ్యక్తి అతి వేగంగా, ఆ జాగ్రత్తగా, హారన్ కొట్టకుండా వచ్చి ను గుద్దగా అందులో ప్రయాణిస్తున్న షేక్ గౌస్ మోద్దీన్, వయసు 57 సం,లు, S/O లేట్ సిల్లార్ సాబ్, తన భార్య షేక్ గులాబ్ జాన్, కొడుకు మహమ్మద్ అనస్ క్రిందపడి ముగ్గారికి మరియు రాయల్ ఎన్ఫీల్డ్ నడిపిన వ్యక్తికి రక్తగాయాలు అయ్యినవి తరువాత గాయపడిన వ్యక్తులను 108 అంబులెన్సులో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారిలో షేక్ గులాబ్ జాన్ బలమైన గాయాలు ఉండడంతో మరుగైన చికిస్థ కొరకు కడప రిమ్స్ తరలించగా మార్గామధ్యములో చనిపోయినది. పై సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపి బీసీ కమిటీ సభ్యురాలిగా చామంతుల మల్లిక

**- ఘనంగా సన్మానించిన జనసేన పార్టీ నాయకులు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీలో నిస్వార్థంగా పార్టీకి పనిచేసిన జనసేన మహిళా నాయకులు చామం తుల మల్లికను గుర్తించి జాతీయ బిసి సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య మల్లికకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి కమిటీ సభ్యులుగా నియమించా రు. ఇందులో భాగంగా మదనపల్లె జనసేన పార్టీ తరపున రాయలసీమ రీజనల్ కో-ఆర్డినేటర్ దారం అనిత ఆధ్వర్యంలో జనసేన నాయకులు అధ్యక్షతన కేక్ కట్ చేసి మల్లికను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దారం అనిత మాట్లాడుతూ జనసేన పార్టీలో వీర మహిళ మల్లిక విశేషమైన సేవలు అందించారని,ఆమెపడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం లభించిందన్నారు. బీసీల సంక్షేమం,అభ్యున్నతికై ఆమె కృషిచేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె జనసేన నాయకులు,దారం హరిప్రసాద్,శ్రీనాథ్,ధరణి,అనిల్,డాక్ రాజు,ప్రసాద్,వెంకటేష్, చంద్రయ్య,శంకర,మహేష్,టిడిపి పార్టీ జిల్లా బిసి కార్యదర్శి దుబ్బిగాళ్ల భాస్కర్,మైనారిటీ నాయకులు మస్తాన్,మహిళా నాయకులు రూప,వాణి,సరస్వతి,శోభ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక అటవీ ప్రదేశాలలో తనిఖీలు చేపట్టిన కడప డిఎఫ్ఓ

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సమస్యాత్మక అటవీ ప్రాంతమైన సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని గొల్లపల్లి , రోళ్ళబోడు, సిద్ధవటం బిట్ సమస్యాత్మక ప్రదేశాలలో కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ తనిఖీలు చేపట్టారు అనంతరం రోళ్ళబోడు బేస్ క్యాంప్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా కడప డిఎఫ్ వినీత్ కుమార్ ఆదివారం మాట్లాడుతూ కొండ సంపద తరలిపోకుండా సమస్యత్మక ప్రదేశాలలో తనిఖీలు చేపట్టి అటవీ సిబ్బందికి సూచనలు అందించామని ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద రాత్రి వేళలో అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీలు చేయాలని అన్నారు అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల పట్ల వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటిని అందుబాటులో ఉన్న నీటి తొట్లలో త్రాగునీరు నింపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి డిఆర్ఓ ఓబులేసు ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు



## హార్సిలీ హిల్స్ లో తెలుగు తమ్ముళ్ల డిష్యుం డిష్యుం,,,





**(మొదటి పేజీ తరువాయి)**విచ్చేశారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున తెదేపా నాయకులు,కార్యకర్తలు చేరుకున్నారు. కార్యకర్తలతో మండలాల వారీగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమావేశం నిర్వహిస్తుండగానే బయట మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ వర్గీయులు జయచంద్రారెడ్డి వర్గీయులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బాహాబాహీకి దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒకరినొకరు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. అనంతరం పూర్తిస్థాయి సమావేశం నిర్వహించకుండానే జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,సీడ్ యాప్ చైర్మన్ దీపక్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజులు వెనుదిరిగిపోయారు. మంత్రి సమావేశం నుంచి అర్ధంతరంగా వెళ్లిపోవడంతో కోపోద్రికులైన తెదేపా శ్రేణులు ఓవైపు శంకర్ వర్గం,మరోవైపు జయచంద్రారెడ్డి వర్గం దాడులకు తెగబడడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. హుటాహుటిన పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది. త్వరలోనే మండలాల వారీగా ప్రతి కార్యకర్తకు సమాచారం ఇచ్చి సమావేశం ఏర్పాటు చేస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. అయితే ఇన్చార్జి మంత్రి ఎదుటే తెలుగు తమ్ముళ్లు తన్నులాడుకోవడం నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ట మంట కలిసే పరిస్థితి ఏర్పడిందని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

### మీడియాపై దురుసు ప్రవర్తన

జిల్లా ఇన్చార్జి మంత్రి పర్యటన నిమిత్తం కాలేజీకి వెళ్లిన మీడియా వారిపై జయ చంద్రారెడ్డికి వర్గానికి చెందిన ప్రతాప్ రెడ్డి దురుసుగా ప్రవర్తించారు. బి.కొత్తకోట పట్టణంలో ఇరువర్గాలను చిత్రీకరిస్తున్న మీడియా వారిపై దురుసుగా ప్రవర్తించడంపై పలువురు పాత్రికేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా వారిపై అసభ్యకరమైన పదజాలంతో దూషించి ప్రతాపరెడ్డి మరియు జయచంద్రారెడ్డి వర్గీయులు దాడికి తెగబడడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ.

### కోవర్ట్ టిడిపి ఇంచార్జ్ మాకొద్దు

**- పెద్ద ఎత్తున నినాదాలు చేసిన తెలుగు తమ్ముళ్లు**

తంబళ్లపల్లె నియోకవర్గంలో ఇంచార్జి మంత్రి ఆద్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశం పెద్దిరెడ్డి బినామీ కోవర్ట్ జయచంద్ర రెడ్డి ఇంచార్జిగా మాకు వద్దేవద్దని,అతని వల్ల టీడీపీ కార్యకర్తలలో పార్టీకి తీరని నష్టం జరుగుతోందని ఇన్చార్జి మంత్రికి విన్నవించుకునేందుక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పెద్దిరెడ్డి బినామీ షాడో అయిన జయచంద్ర రెడ్డిని తొలగించండి,తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీని,కార్యకర్తలను కాపాడండంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిస్థితులు గమనించిన జిల్లా ఇన్చార్జి మంత్రి మదనపల్లి పర్యటనను సైతం వాయిదా వేసుకున్నారు. ఇప్పటికైనా టిడిపి అధిష్టానం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు తంబళ్లపల్లి నియోజకవర్గంపై దృష్టి సారించకపోతే పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి





**రామాపురం,మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రామాపురం మండలం, గువ్వలచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు వివిధ పథకాలు అమలు చేసి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువ మంది మైనార్టీ లు ఉన్నారని వీరికి ప్రభుత్వం కల్పించిన పథకాలన్నీ అర్హులందరికీ అందేటట్లు చూడడం జరుగుతుందన్నారు. అర్హులైన మైనార్టీలందరికీ ఇల్లు, పెన్షన్లు, తదితర ప్రభుత్వ పథకాలన్నీ అందజేసి మైనార్టీల అభివృద్ధికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. మసీదు ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించిన డాక్టర్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని మైనార్టీ సోదరులు, మంత్రివర్యులను గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై శ్రీ కోదండరామస్వామి దర్శనం





# APPSC, TSPSC గ్రూప్-1, గ్రూప్-2, JL, DL

# ఇండియన్ పాలిటీ

**పాలిటి పదజాలం**

- గ్యాలప్ పోల్ :- ఎన్నికల ముందు పోలింగ్ సర్వే చెయ్యటాన్ని "గ్యాలప్ పోల్"అని అంటారు.
- కార్పెట్ బెగ్గర్ :-ఒక స్థానిక అభ్యర్థిని, స్థానికేతర అభ్యర్థి ఓడించటాన్ని"కార్పెట్ బెగ్గర్ "అని అంటారు.
- కార్పెట్ క్రాసింగ్:-అధికార పార్టీ నుండి, ప్రతిపక్ష పార్టీ సభ్యుడు పార్టీ ఫిరాయించటాన్ని " కార్పెట్ క్రాసింగ్ "అని అంటారు
- ఫ్లోర్ క్రాసింగ్:-ఒక ప్రతిపక్ష పార్టీ నుంచి మరో ప్రతిపక్ష పార్టీకి లేదా అధికార పార్టీకి సభ్యులు వలసరావటాన్ని "ఫ్లోర్ క్రాసింగ్" అని అంటారు.
- హార్స్ ట్రేడింగ్ :-సభ్యులను పెద్ద మొత్తంలో మభ్యపెట్టి అధికార పార్టీలోకి రావడానికి చేసే చర్యను"హార్స్ ట్రేడింగ్" అని అంటారు.
- అభిశంసన తీర్మానం:-50 మంది (పార్లమెంట్ సభ్యుల) మద్దతుతో నిర్దష్టంగా ఒక అంశంపై ప్రభుత్వాన్ని విమర్శించే ఉద్దేశంతో దీనిని ప్రవేశ పెట్టవచ్చు. దీన్ని ఒక మంత్రిపై గాని లేదా మొత్తం మంత్రి మండలిపై గాని ప్రవేశ పెట్టవచ్చు. ఈ తీర్మానం నెగ్గితే ప్రభుత్వం రాజీనామా చేయవలసిన అవసరం లేదు. ఇది కేవలం ప్రభుత్వం యొక్క నైతికపరమైన ఓటమి మాత్రమే.
- విశ్వాస తీర్మానం:-ప్రభుత్వానికి సభలో మెజార్టీ తగ్గినప్పుడు రాష్ట్రపతి విశ్వాసం పొందమని సూచిస్తాడు. దీనిని అధికార పార్టీ లేదా ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. విశ్వాస తీర్మానాన్ని సభ తిరస్కరిస్తే ప్రభుత్వం రాజీనామా చేయాలి.
- విశ్వాస తీర్మానం విరిగిపోవడం వలన వి.పి .సింగ్ ప్రభుత్వం -1990, దేవేగౌడ ప్రభుత్వం -1997, వాజ్పేయ్ ప్రభుత్వం-1999 లలో రద్దయ్యాయి.
- మూజువాణి ఓటు:-పార్లమెంట్లో బిల్లుల ఆమోదానికి సభ అధ్యక్షులు, సభ్యుల అభిప్రాయాన్ని నోటితో గాని లేదా చేతులు పైకి ఎత్తడం ద్వారా తెలుసుకుంటారు. దీనినే "మూజువాణి ఓటు "అని అంటారు.
- గెర్రి మాండరింగ్:-ఎన్నికల ముందు నియోజక వర్గాలను తనకు అనుకూలంగా మార్చుకోవటానికి అధికార పార్టీ చేసే ప్రక్రియను"గెర్రి మాండరింగ్" అని అంటారు. ఈ ప్రక్రియ అమెరికా దేశంలో అమల్లో కలదు.
- స్నాప్ పోల్:-కారణము లేకుండా అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నప్పుడు దిగువ సభలో రద్దుచేసి ఎన్నికలను నిర్వహించే ప్రక్రియను" స్నాప్ ఫోల్ "అని అంటారు.
- జెనోసైడ్:-ఒక అల్పసంఖ్యాక వర్గాన్ని భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని పెద్ద మొత్తంలో తుది ముట్టించడాన్ని "జెనోసైడ్" అని అంటారు.
- జస్ సోలి :-సహజంగా పౌరసత్వం పొందడాన్ని" జస్సోలి" అని అంటారు

ఉదాహరణ:-1950 జనవరి 26 తర్వాత భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క పౌరుడు సహజ పౌరుడే.

- జస్ సాంగ్యునిస్ :-వారసత్వం లేదా రక్తసంబంధం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని"జస్ సాంగ్యునిస్"అని అంటారు.
- పార్డన్ (క్షమాభిక్ష):-సుప్రీంకోర్టు విధించిన మరణశిక్షను రాష్ట్రపతి రద్దు చేయడాన్ని "పార్డన్"అని అంటారు.

ఉదాహరణ:-ఆర్టికల్ 72 రాష్ట్రపతి క్షమాభిక్షధికారాన్ని తెలుపుతుంది.

- అసిలమ్ :-అసిలమ్ అనగా రాజకీయ ఆశ్రయం. ఒక వ్యక్తి ప్రాణానికి ఒక దేశంలో ప్రమాదం ఏర్పడినప్పుడు వేరే దేశంలో ఆశ్రయం పొందటాన్నే "అసీలమ్ "అని అంటారు.

ఉదాహరణ: దలైలామా

- సెఫాలజీ :-ఎన్నికల వ్యవస్థను, ఎన్నికల ఫలితాలను మరియు ఓటర్ల ప్రవర్తనను శాస్త్రీయంగా అధ్యయనం చేయటాన్ని " సెఫాలజీ" అని అంటారు.
- రూలింగ్:-పార్లమెంట్లో సందేహం గల అంశాలపై సభ అధ్యక్షుడు ఇచ్చే ఆజ్ఞలను "రూలింగ్" అని అంటారు.
- ఆంగ్లో- ఇండియన్:-తండ్రి లేక తాత ముత్తాతలు యూరప్ దేశస్థులై ఉండి వారు భారత దేశంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఇక్కడి స్త్రీలనే పెండ్లాడి, సంతానం పొంది కుటుంబాలు ఏర్పరుచుకొని ఉండే వారిని "ఆంగ్లో ఇండియన్ "లుగా పిలవబడుతారు.
- క్వాసీ ఎమర్జెన్సీ :-ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్ర శాసనసభలను రద్దు చేయడం. దీనినే భారత రాజ్యాంగంలో రాష్ట్రపతి పాలన అని అంటారు.
- సీమాంతర చట్టాలు:-పార్లమెంట్ చట్టాలు దేశానికి అంతటికీ మరియు విదేశాలలో ఉన్న భారతీయులకు కూడా వర్తిస్తాయి. వీటినే "సీమాంతర శాసనాలు" అని అంటారు. రాష్ట్రాలకు సీమాంతర శాసనాలు చేసే అధికారం లేదు.
- ఈల్డింగ్ ది ఫ్లోర్ :-సభలో ఒక సభ్యున్ని మాట్లాడటం నిలిపివేయమని చెప్పి మరొక సభ్యుని మాట్లాడటానికి స్పీకర్ అనుమతించే సాంప్రదాయాన్ని "ఈల్డింగ్ ది ఫ్లోర్"అని అంటారు.
- రిసెస్ :-ప్రోరోగ్ మరియు సమన్ మధ్య కాలాన్ని" రిసెస్ " అని అంటారు. ఈ సందర్భంలో శాసనాలు అవసరమంటే భారత రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 123 ప్రకారం ఆర్డినెన్స్ జారీ చేస్తాడు.




- సమన్:-పార్లమెంట్ సమావేశాలకు భారత రాష్ట్రపతి ఆహ్వానించడానికి" సమన్" అని అంటారు.
- ప్రోరోగ్ :-పార్లమెంట్ శాసనసభ సమావేశాలను రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్ దీర్ఘకాలికంగా వాయిదా వేయడం లేదా ముగిసినాయని ప్రకటించే దానిని "ప్రోరోగ్"అని అంటారు.
- సైనెడై:-సభా సమావేశాలకు చాలా రోజులుగా అంతరాయం కలిగినప్పుడు సభ అధ్యక్షులు సభను నిరవధికంగా వాయిదా వేయడాన్ని" సైనడై"అని అంటారు.
- అడ్జర్న్ :-సభా అధ్యక్షుడు కోరం లేనప్పుడు లేదా సభను నిర్వహించడం కష్టంగా ఉన్నప్పుడు సభను తాత్కాలికంగా వాయిదా వేయటాన్ని "అడ్జర్న్"అని అంటారు.
- వాయిదా తీర్మానం:-అత్యంత ప్రాముఖ్యం గల అకస్మిక సంఘటనలు చర్చించటానికి 50 మంది సభ్యుల మద్దతుతో దీన్ని ప్రవేశ పెట్టవచ్చు. స్పీకర్ అనుమతిస్తే మిగతా వ్యవహారాలను వాయిదా వేసి దీనిపై చర్చ జరుగుతుంది.
- శూన్య సమయం:-ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ప్రధాన అజెండా ముందుండే సమయాన్ని (12-01) శూన్య సమయం అని అంటారు. ఇందులో ముందస్తు అనుమతి లేకుండా ప్రశ్నలు అడగవచ్చు. శూన్య సమయం పై స్పీకర్ నిర్ణయమే తుది అంశంగా పాటించబడుతుంది. శూన్య సమయానికి నిర్మితకాల పరిమితి ఉండదు. 1962 సంవత్సరం నుంచి భారతదేశం స్వతహాగా దీన్ని ప్రారంభించింది.
- డిఫాక్టో సావర్నిటి :-ఇది ఫ్రెంచ్ పదం. డి అనగా అర్థం అధికారం. ఫాక్టో అనగా వాస్తవంగా అని అర్థం. వాస్తవంగా అధికారం ఎవరు చలాయిస్తారో అతనిని డిఫాక్టో సావర్నీటి అని అంటారు.

ఉదాహరణ:-భారత - ప్రధానమంత్రి ఇంగ్లాండ్ - ప్రధాని.

- డిజ్యూర్ సావర్నిటి :-ఇది ఫ్రెంచ్ పదం. డి అనగా అధికారం. జ్యూర్ అనగా న్యాయం లేదా చట్టం. చట్టం ప్రకారం అధికారం గలవారు అని అర్థం.

ఉదాహరణ :- భారత లో రాష్ట్రపతి

- బఫర్ స్టేట్:-రెండు పెద్ద రాజ్యాల మధ్య ఉండే చిన్నతటస్థ రాజ్యాన్ని" బఫర్ స్టేట్" అని అంటారు.
- డెమొగాగ్ :-ఉద్రిక్తపూరితమైన ఉపన్యాసాల ద్వారా అబద్దాలను దుష్ప్రచారం చేసే వ్యక్తిని "డెమొగాగ్"అని అంటారు.
- డిఫాల్ట్ పవర్:-స్థానిక ప్రభుత్వాలు నిర్ణితకాలంలో వాటి విధులు నిర్వర్తించని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వమే వాటిని నిర్వహించడాన్ని" డిఫాల్ట్ పవర్" అని అంటారు.
- లేజాపేర్ :-ఇది ఫ్రెంచ్ పదం. లేజాపేర్ అనగా జోక్యం చేసుకోకు. వ్యక్తి వ్యవహారాలలో రాజ్యం జోక్యం చేసుకోకపోవడాన్నే "లేజాపేర్"అని అంటారు.
- బేగర్ :-ఏమి ఆశించకుండా బలవంతంగా పని చేయించుకోవడానికి "బేగర్ "అని అంటారు.
- కలరబుల్ లెజిస్లేచర్:-రాష్ట్ర జాబితాలోని అంశంపై పార్లమెంట్ చట్టం చేయడాన్ని "కలరబుల్ లెజిస్లేచర్"అని అంటారు.



నరేష్ జాటోత్ .
రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
రామన్నపేట

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 ముఖ్యమైన అంశాలు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8న జరుపుకుంటారు. జాతీయ, జాతి, భాషా, సాంస్కృతిక, ఆర్థిక లేదా రాజకీయ సరిహద్దుల్లో మహిళలు సాధించిన విజయాలకు గుర్తింపు పొందిన రోజు ఇది.
- 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క థీమ్ అన్ని మహిళలు మరియు బాలికలకు: హక్కులు. సమానత్వం.సాధికారత.( For ALL Women and Girls: Rights. Equality. Empowerment.)
- మార్చి 3, 2025న, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందు నమో యాప్ ఓపెన్ ఫోరమ్లో భారతదేశం అంతటా మహిళలు తమ స్ఫూర్తిదాయకమైన జీవిత ప్రయాణాలను పంచుకోవాలని ప్రోత్సహించారు.
- భారత రాజ్యాంగం దాని ప్రవేశిక, ప్రాథమిక హక్కులు మరియు రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలలోని నిబంధనల ద్వారా లింగ సమానత్వాన్ని హామీ ఇస్తుంది.
- ఆర్టికల్ 14 చట్టం ముందు సమానత్వాన్ని నిర్ధారిస్తుంది, ఆర్టికల్ 15 లింగం ఆధారంగా వివక్షతను నిషేధిస్తుంది.
- ఆర్టికల్ 51(ఎ)(ఇ) పౌరులు మహిళల గౌరవాన్ని కించపరిచే పద్ధతులను త్యజించమని ప్రోత్సహిస్తుంది
- ఆదేశిక సూత్రాలు, ముఖ్యంగా ఆర్టికల్ 39 మరియు 42 , సమాన జీవనోపాధి అవకాశాలు, సమాన వేతనం మరియు ప్రసూతి ఉపశమనాన్ని నొక్కి చెబుతున్నాయి..
- మహిళలపై అన్ని రకాల వివక్షత నిర్మూలనపై సమావేశం (CEDAW, 1979)
- బీజింగ్ డిక్లరేషన్ అండ్ ప్లాట్‌ఫామ్ ఫర్ యాక్షన్ (1995)
- అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి సమావేశం (2003)
- స్థిరమైన అభివృద్ధి కోసం అజెండా 2030.

**మహిళల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు**

మహిళా సాధికారత మరియు ఆర్థిక స్వాతంత్ర్యానికి విద్య కీలకం. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు బాలికలకు నాణ్యమైన విద్యకు సమాన ప్రవేశం ఉండేలా భారతదేశం అనేక కార్యక్రమాలను చేపట్టింది. విద్యలో లింగ సమానత్వం గణనీయంగా మెరుగుపడింది, ఇటీవలి సంవత్సరాలలో మహిళల నమోదు పురుషుల నమోదును అధిగమించింది.

- ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009 పాఠశాలలు అన్ని పిల్లలకు అందుబాటులో ఉండేలా చూస్తుంది.
- బేటీ బచావో బేటీ పడావో : పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరచడం మరియు బాలికల విద్యను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది.
- సమగ్ర శిక్షా అభియాన్ : పాఠశాల మౌలిక సదుపాయాలు మరియు బాలికలకు అనుకూలమైన సౌకర్యాలకు మద్దతు ఇస్తుంది.
- జాతీయ విద్యా విధానం 2020 విద్యలో లింగ సమానత్వం మరియు చేరికకు ప్రాధాన్యత ఇస్తుంది.
- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు : గిరిజన బాలికలకు నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం.
- 2017-18 నుండి స్త్రీ స్థూల నమోదు నిష్పత్తి (GER) పురుషుల GER ను అధిగమించింది.
- ఉన్నత విద్యలో మహిళల నమోదు : 2.07 కోట్లు (2021-22), ఇది మొత్తం 4.33 కోట్ల మందిలో దాదాపు 50%.
- 2014-15లో 63గా ఉన్న స్త్రీలకు 100 మంది పురుషుల అధ్యాపక నిష్పత్తి 2021-22లో 77 కి మెరుగుపడింది .
- STEMలో మహిళలు : మొత్తం STEM నమోదులో 42.57% (41.9 లక్షలు).
- విజ్ఞాన్ జ్యోతి (2020) ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న ప్రాంతాలలో బాలికలకు STEM విద్యను ప్రోత్సహిస్తుంది.
- ఓవర్సీస్ ఫెలోషిప్ పథకం ప్రపంచ పరిశోధన అవకాశాలలో మహిళా శాస్త్రవేత్తలకు మద్దతు ఇస్తుంది.
- నేషనల్ డిజిటల్ లైబ్రరీ, స్వయం, మరియు స్వయం ప్రభ ఆన్‌లైన్ అభ్యాసానికి ప్రాప్యతను నిర్ధారిస్తాయి.

N.Jagadeesh
Content Writer, V. J. Study Circle

సూర్య
www.suryaa.com

సోమవారం
14 ఏప్రిల్ 2025

## అభివృద్ధి కార్యక్రమాలతో రూపురేఖలు మారనున్న రాయచోటి నియోజకవర్గం

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి పట్టణ రూపురేఖలు మార్చడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని రాయచోటి నియోజకవర్గం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, మంచినీటి సమస్య పరిష్కరించడం, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి నియోజకవర్గ రూపురేకులు మార్చడం జరుగుతోందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం9నెలలకాలంలోనేప్రాధాన్యతక్రమంలోఅవసరమైన గ్రామాలలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వివిధ గ్రామాలలో నూతన బోర్లు వేసి మోటార్ బిగించి గ్రామాలకు నీరు విడుదలచేయడం జరుగుతుందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిరంతరం గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడేబాధితులసమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచివచ్చినబాధితులఅర్జీలుస్వీకరించివాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.





## గొప్పమనసు చాటిన పి.ఎన్.ట్రేడర్స్ యజమానులులు

### - వెలుగు సంస్థకు 10 బియ్యం బస్తాలు వితరణ



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** పట్టణంలోని అప్పారావు వీధిలోని పి.ఎన్ ట్రేడర్స్ యజమాన్యులు పి.ఆర్.నాగ భూషణం, పి.సువర్ణ లక్ష్మిల కుమారుడు శ్రవణ్ కుమార్ ఆదివారం అమ్మచెరువుమిట్ట నందు వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు ప్రాంగణం లోని దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలను వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్ధులను ప్రేమతో పలకరించారు.తరువాత ఎంతో సేవాదృక్పదంతో వెలుగు సంస్థ యొక్క సేవలను గుర్తించి ఉచితంగా 25 కేజీల బియ్యంబస్తాలు10బిస్కెట్లు అందజేశారు. శ్రవణ్ కుమార్ కుటుంబ సభ్యులకు వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి కృతజ్ఞతలుతెలియజేసి శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ గీత,సిబ్బంది, చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

## జె.ఎన్.టి.యు ఇంటర్-కాలేజియేట్ గేమ్స్‌లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) విద్యార్థులు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం నిర్వహించిన 13వ జె.ఎన్.టి.యు అనంతపురం (జెఎన్ టియుఎ) ఇంటర్-కాలేజియేట్ గేమ్స్‌లో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.త్రోబాల్ (మహిళలు) - విజేతలుగా 1వ స్థానం,బ్యాడ్మింటన్ (పురుషులు - సింగిల్స్) విజేతలుగా 1వ స్థానం,బ్యాడ్మింటన్ (పురుషులు - డబుల్స్) విజేతలుగా 1వ స్థానం మరియు వాలీబాల్ (పురుషులు) రన్నర్లుగా 2వ స్థానంలో నిలిచినట్లు ఆయన అన్నారు.విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి శారీరక దృఢత్వాన్నిప్రోత్సహించడానికితగినంతప్రోత్సాహం వనరులను అందిస్తూ ప్రతిభ చక్కటి విద్యకు కేంద్రంగా తమ కళాశాల నిలుస్తోందన్నారు.విజేతలను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిసికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,మంజు విక్రంలు అభినందనలు తెలియజేశారు.



## ఇంటర్ ఫలితాలలో చరిత్ర సృష్టించిన నారాయణ కళాశాల విద్యార్థులు

### - 466 మార్కులతో జి.నివేదిత జిల్లా మొదటి ర్యాంకు కైవసం - క్లస్టర్ ప్రిన్సిపాల్ ఏ.తారకరామ నాయుడు,కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ హర్షం





**మదనపల్లెటౌన్,మేజర్న్యూస్ :** ఏపీ ప్రభుత్వం విడుదల శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మదనపల్లి పట్టణంలోని నారాయణ కళాశాల విద్యార్థులు చరిత్ర సృష్టించారు.ఈ సందర్భంగా ఆదివారం కళాశాల క్లస్టర్ ప్రిన్సిపాల్ ఏ.తారకరామ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాలవిద్యార్థిని రాష్ట్రస్థాయి ర్యాంకు కైవసం చేసుకోవడం గర్వంగా ఉందన్నారు.ముఖ్యంగా మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకుగాను జి.నివేదిత 466 అన్నమయ్య జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిర్యాంకుసాధించగా బైపీసీలో 440 మార్కులకుగాను జి.నందిని 432 మార్కులు సాధించి పట్టణంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు.అదేవిధంగా ఎంపీసీలో 460కిపైగా 8 మంది,400పైగా 95 మంది బైపీసీలో 400పైగా 11 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు.మొదటి సంవత్సరం ఇంగ్లీష్,ఫిజిక్స్ సబ్జెక్టుల నందు 100 శాతం ఉత్తీర్ణతతోపాటు 100 ఫలితాలు సాధించడం శుభపరిణామమన్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకుగాను ఏ.సుహానా, పి.ప్రసన్నలు 985,బైపీసీలో 1000 మార్కులకుగాను ఎస్.అతికా భాను 980 మార్కులు సాధించి సత్తాచాటారన్నారు.రికార్డ్ స్థాయిలో ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఇందుకుకృషి చేసినఅధ్యాపక బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అనంతరం ఉత్తమఫలితాలు సాధించినవిద్యార్థులు, వారితల్లిదండ్రులతోకలిసి కళాశాల ప్రాంగణంలోకేక్‌కట్‌చేసిసంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు,కళాశాలసిబ్బంది పాల్గొన్నారు.

## ఆ కాలేజీలో ఒక్కరు మాత్రమే పాస్

### చిట్వేలి ప్రభుత్వ కళాశాల ఫలితాలపై తీవ్రస్థాయిలో అసంతృ జ్వాలలు




**చిట్వేలి,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో చిట్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాలపై విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వం కళాశాల మంజూరులో చూపిన చొరవ అక్కడ కాలేజీ ఆఫ్ గ్రేట్ చేసి ప్రత్యేక సిబ్బందిని నియమించి ఉండి ఉంటే విద్యార్థులు ఈ స్థాయిలో అన్యాయం జరిగేది కాదని ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల పాలిట శాపాలుగా పరిమనిస్తునాయనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అడ్మిషన్లు చేర్చుకోవడంలో చూపిన చొరవ తరువాత విద్యను బోధించడంలో ఎందుకు చూపలేదని అధ్యాపకులు సరైన పద్ధతిలో వారికి విద్యను బోధించి ఉండి ఉంటే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చుండేటివి కావని సదరు వ్యక్తి అభిప్రాయము చిట్వేలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరుపై కూడా విమర్శలు వస్తున్నాయి అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు కాలేజీ విద్యార్థులకు విద్యను బోధించారు కానీ ఫలితాల స్థాయికి చూసేటప్పటికీ ప్రజలు నెవ్వెర పోతున్నారు అలాగే చిట్వేలు మండలంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో కూడా ఫలితాలు ఆశాజనకంగా లేవని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఫలితాలు తక్కువ మంది పాసయ్యారని వివరాల కోసం ప్రయత్నం చేయగా ఫోన్ అందుబాటులోకి రావడంలేదని అక్కడ వచ్చిన ఫలితాలపై గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రజలు అంటున్నారు సంబంధిత జిసిడివో విద్యార్థుల ఫలితాలు బహిర్గతం చేయాలి ప్రజలకు అక్కడ ఏ స్థాయిలో బోధన జరుగుతుందో తెలియాల్సిన అవసరం ఉంది వెంటనే ఏ స్థాయిలో ఫలితాలు వచ్చాయో తెలియజేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు అనే దానిపై కూడా సంబంధిత ఉన్నత అధికారులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వాలు కొత్తగా అధ్యాపకుల నియామకాలు చేయక పోయినప్పటికీ కాలేజీలో గెస్ట్ లెక్చరర్ లను అయినా నియమించుకోవలసిన ఉండి ఉంటే ఫలితాలు మరో విధంగా ఉండేవేమోనని ఏది ఏమైనప్పటికీ విద్యార్థుల ఉత్తీర్ణతపై ఉన్నతాధికారులు సంబంధిత వ్యక్తుల నుంచి వివరణ అడిగి తిరిగి ఫలితాలు అద్భుత స్థాయిలో వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు కస్తూరిబా పాఠశాల ఫలితాలు ప్రజలకు తెలియాలి అక్కడ ప్రతి సబ్జెక్టు సంబంధిత లెక్చలర్లు కూడా అందుబాటులో ఉంటారు ఫలితాలు తక్కువ రావడానికి కారణం ఏంటో తెలుసుకొని ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలిఅలాగే చిట్వేలి ప్రభుత్వ కళాశాలలో వచ్చిన ఫలితాలు జిల్లా వ్యాప్తంగా చర్చంస నియమైనాయి కాలేజీలను మండల స్థాయిలో పర్యవేక్షించవలసిన అధికారులు ఎవరు కనీసం ఆ కాలేజీలో బోధన సరిగా జరిగినదా లేనిదా సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం కారణంగా కనబడుతుంది ఏది ఏమైనప్పటికీ చిట్వేలి మండలం కాలేజీ ఫలితాలు తీవ్ర స్థాయిలో ప్రజలను అసంతృప్తిని కలిగించాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ పదవ తరగతిఫలితాలు ఏ స్థాయిలో ఉంటాయో చూడాలి

# ప్రముఖుల సమక్షంలో ఆవేదన లఘుచిత్రం ఆవిష్కరణ

– నవసమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్స్ భాగస్వాములవుతాం – ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ జిల్లా డీఎస్పి శ్రీనివాసులు నాయుడు – సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆ..వేదన లఘుచిత్రం ఆవిష్కరణ జరిగింది.స్థానిక జిఆర్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధులుగా ట్రాఫిక్ అన్నమయ్య జిల్లా డియస్పి శ్రీనివాసులు నాయుడు, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మునిరత్నం,కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు జగన్మోహన్,గౌరవ సలహాదారు ప్రొఫెసర్ శ్రీనివాసులు,ఏబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,ఆవేదన లఘుచిత్రం నిర్మాత ధనలక్ష్మి,డైరెక్టర్ రాజేంద్ర,వెలుగు సంస్థ కన్వీనర్ భాగ్యలక్ష్మి,ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ తిమ్మయ్య, ది టౌన్ ఎఫెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు,డిస్ట్రిక్ కన్స్యూమర్ ఫోరం డైరెక్టర్ రేగడి ప్రసాద్ కుమార్, కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజ నేయ కుమార్, మరసం ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఆచారి,ప్రముఖ నవలా రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తి లు హాజర య్యారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆ..వేదన లఘు చిత్రాన్ని అన్నమయ్య జిల్లా ట్రాఫిక్ డిఎస్పి శ్రీనివాసులు నాయుడు,ఏబీసీ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,చిత్ర నిర్మాత ధనలక్ష్మిలు ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ఆవేదన చిత్రం యూనిట్ సభ్యులందరికీ దుశ్శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి,వారి నటన ప్రతిభను ప్రశంసించారు. అదేక్రమంలో సమాజంలో వివిధ రూపాలలో సేవలను అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలిచిన డిస్టిక్ కన్స్యూమర్ ఫోరం డైరెక్టర్ రేగడి ప్రసాద్ కుమార్సేవలనుకొనియాడుతూసన్మానించారు.ఈ సంద ర్భంగా జరిగినసమావేశంలోడిఎస్పి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ నవసమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్స్ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని వేచి చూసె ధోరణి వీడనాడి నేరుగా కార్యోన్ముకులై నప్పుడు సమస్యల పరిష్కారం,అభివృద్ధి సాధ్యమవుతాయన్నారు. అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ ఆవేదన లఘు చిత్రం ద్వారా వృద్ధాప్యంలో వయోవృద్ధుల జీవన ప్రయాణాన్ని ఆవిష్కరించడం జరిగిందని,త్వరలోనే రెండవ భాగం నిర్మాణం మొదలవుతుందని ప్రకటించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఇప్పటి వరకు వృద్ధాప్యంలో ఉన్న తాము తమ సమస్యల పరిష్కారానికే పరిమితమయ్యామని,ఇకపై సమాజ పునర్నిర్మాణానికి ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవల్లో ఇటీవలడాక్టరెట్ను అందుకున్న ఎన్.మునిగోపాల కృష్ణను సీనియర్ సిటీజన్స్ దుశ్శాలువ,జ్ఞాపిక,డాక్టరేట్ పట్టాను అందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.అనంతరం ఆల్ ఇండియా కాన్ఫడరేషన్ అధ్యక్షులు బదానే పరమపదించిన నేపథ్యంలో ఆయనకు అశ్రునివాళులర్పించి మౌనం పాటించారు.

# నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి,మేజర్న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి పట్టణంలోని అజయ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సుకన్య, అఖిల్ నిశ్చితార్థ వేడుకలలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న లారీ మహిళా ఉపాధ్యాయురాలు దుర్మరణం





**పీలేరు మేజర్న్యూస్ :** పుంగనూరు నియోజకవర్గం, గాలిమిట్టలో లారీ ఢీకొని టీచర్ మృతి చెందింది. పోలీసుల కథను మేరకు.. అన్నమయ్య జిల్లా కలకడ మండలం, ఎర్రయ్యగారి పల్లికి చెందిన వై.వెంకట రమణ45, అతని భార్య శారద40లు ములకలచెరువులోని ఓ ప్రభుత్వ స్కూల్లో ఇద్దరూ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఆదివారం కుమార్తె కీర్తి(17)తో కలసి కారులోపుంగనూరువైపువెళు తుండగా, సుగాలిమిట్టలో ఐసర్ లారీ ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని మదనపల్లెకు తరలించగా శారద మృతి చెందింది. టీచర్ వెంకటరమణ అతని కుమార్తె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వారిని మెరుగైన వైద్యం కోసం కుటుంబీకులు బెంగళూరుకు తరలించారు... మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది



## బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్వచ్ఛత సేవా నిర్వహించి దీపారాధన



**రాజంపేట, మేజర్న్యూస్ :** బిజెపి జాతీయ పార్టీ పిలుపుమేరకు రేపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నేడు రాజంపేటలోని ఆర్ అండ్ బి అతిథి గృహం దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్వచ్ఛత క్లీనింగ్ నిర్వహించి అనంతరం వారి విగ్రహానికి దీపారాధన చేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన ఓ గొప్ప దార్శనికుడు. అన్ని వర్గాలకూ సమ న్యాయం, సమాన అవకాశాలు లభించాలన్న వారి తపనను ఆచరణలో అమలు చేస్తూ అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ కట్టుబడి వుంది. కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దేశానికి ఎన్నో సేవలు చేసిన వారికి సరైన గుర్తింపు ఇవ్వలేదని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతే వారికి భారతరత్న ఇవ్వడము అలాగే వారు నివసించిన పరమపదించిన పెరిగిన స్థలాలన్నిటిని చారిత్రాత్మకంగా అభివృద్ధి చేసిన ఘనత ఒక్క బిజెపికే దక్కుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోగరాజు రమణయ్య బిజెపి జిల్లా కార్యదర్శి తోట ధీరజ్ పట్టణ అధ్యక్షులు వివి రమణ మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో అట్టహాసంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

– ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రముఖ విద్యావేత్తలు



**కురబలకోట,మేజర్న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుఐ ఐసిటీఈఎం –2025 (ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్,టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్) రెండవ రోజైన శనివారం అటహాసంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సదస్సు ముగింపు కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముఖ్య అతిథిగా డాక్టర్ వెంకట మునిరెడ్డి,డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్, హరిసింగ్ గౌడ్ యూనివర్సిటీ మధ్యప్రదేశ్ నుండి విచ్చేసి,పరిశోధన పత్రాలు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోనే కాకుండా మేనేజ్మెంట్ స్టడీస్ లో కూడా ప్రముఖ అంశాలకు ధీటుగా సమర్పించారని తెలిపారు.అదేవిధంగా డాక్టర్ ఎస్.గౌతమీ,ప్రొఫెసర్,ఎంబీఏ డిపార్ట్మెంట్ శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కరకంబాడి,తిరుపతి నుండి హాజరై,ఈ పరిశోధన పత్రాలు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని,ఈ కాన్ఫరెన్స్ ద్వారా అనేక రంగాలలో అభివృద్ధి స్థాయిని గుర్తించవచ్చునని తెలిపారు.అనంతరం కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి కాన్ఫరెన్స్ జరగటం ఆనందంగా వుందని,ఇలాంటి కాన్ఫరెన్స్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ సదస్సులో దేశం నలుమూలల నుండి వచ్చిన విద్యావేత్తలు,పరిశోధకులు,పీజీ విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు.ముఖ్యంగా ఎమోషనల్ ఇంటెలిజెన్స్,క్వాంటమ్ ఇంటెలిజెన్స్,సస్టైనబుల్ డెవలప్మెంట్,డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ తదితర అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించబడ్డాయి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఈ పరిశోధన పత్రాల ద్వారా అధ్యాపకులకు మరియు విద్యార్థులకు విశేషమైన గుర్తింపు పరిశోధన రంగంలో లభిస్తుందని తెలిపారు.ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాలు దేశవిదేశాల నుంచి వివిధ విభాగాలలో సుమారుగా 875 పరిశోధన పత్రాలు వచ్చాయని ఈ పరిశోధన పత్రాలు వివిధ ప్రముఖ జర్నల్స్లో ప్రచురించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి విచ్చేసిన విద్యావేత్తలు,పరిశోధక విద్యార్థులు,విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన సుంకు ఉషా గౌతమి కళాశాల విద్యార్థులు

- అత్యుత్తమ మార్కులతో నియోజకవర్గంలో అగ్రస్థానం








**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ - 2025 ఫలితాలలో బి.కొత్తకోట పట్టణంలో సుంకు ఉషా గౌతమి మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో నియోజకవర్గంలో అగ్రస్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కుల కుగాను ఎస్.గ్నేయ 985,కె.అమృత 982,బి.కావ్య 979,ఎస్.రాధిక 977 మార్కులు సాధించారని, బైపీసీలో 1000 మార్కులకు గాను బి.షిఫా అంజూమ్ 976,ఎల్.ఎండి ఆషిక్ 966,కె.రిషితా రాణి 962 మార్కులు అలాగే సీఈసీలో 1000 మార్కులకుగాను పి.నందు ప్రియ 962,డి.తరణి 947 మార్కులు సాధించారన్నారు.మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకుగాను ఎన్.సంధ్య 465,బి.అశ్విని 460 మార్కులు,బైపీసీలో 440 మార్కులకుగాను టి.మిస్బా 425,పి.మోక్షిత 420 మార్కులు,సీఈసీలో 500 మార్కులకుగాను సి.ముబషీరా 460,వై.వర్ష 447 మార్కులు సాధించి సత్తాచాటారన్నారు.తమ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు.ఇంతటి గొప్ప ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థిని,విద్యార్థులు సహకరించిన వారి తల్లిదండ్రులకు కృషి చేసిన అధ్యాపక బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.









# ఆదిత్యలో ఆకట్టుకున్న జాతీయస్థాయి ఎక్స్‌పో - 2025




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని వలసపల్లెలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ నిర్వహించిన జాతీయ స్థాయి టెక్నికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో - 2025లో ఆవిష్కరణ,సృజనాత్మకత సాంకేతిక ప్రతిభ యొక్క అద్భుతమైన ప్రదర్శన ఆవిష్కృతమైంది. భారతదేశం అంతటా 150కిపైగా బృందాలు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్నాయి.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ,రెన్యూవబుల్ ఎనర్జీ,ఐఓటి మరియు సస్టైనబుల్ ఇంజనీరింగ్ వంటి రంగాలలో విస్తరించి ఉన్న అద్భుతమైన ప్రాజెక్టులను ప్రదర్శించాయి.ఈ ఎక్స్‌పోను కలికిరిలోని జెఎన్ టియుఎ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,ఈసీఈ డిపార్టుమెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెచ్.ఓ.డి డాక్టర్ కె.అపర్ణ ప్రారంభిం చారు. యువ ఇంజనీర్లు మరియు శాస్త్రవేత్తలలో ఆచరణాత్మక అభ్యాసం ఆవిష్కరణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.తన ముఖ్యోప న్యాసంలో ఆమె మాట్లాడుతూ యువతరంలో సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి ఇలాంటి ప్లాట్‌ఫామ్‌లు చాలా అవసరం.విద్యా మరియు పరిశ్రమల నుండి గౌరవనీయులైన న్యాయనిర్ణేతల బృందం ప్రాజెక్టులను వాస్తవికత,సాంకేతిక సంక్లిష్టత,సామాజిక ప్రభావం మరియు ప్రదర్శన వంటి పారామితుల ఆధారంగా మూల్యాంకనం చేసింది.ఈ కార్యక్రమంలో ఇంటరాక్టివ్ టెక్ చర్చలు ప్రత్యక్ష ప్రదర్శనలు కూడా ఉన్నాయి. విద్యార్థులు,అధ్యాపకులు సాంకేతిక ఔత్సాహికులు పెద్దసంఖ్యలో వచ్చారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగ రెడ్డి మాట్లాడుతూ భావి ఇంజనీర్లు సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు పాల్గొన్న వారందరినీ అభినందిం చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు,ఈవెంట్ కన్వీనర్ డాక్టర్ పి.గంగాధర రెడ్డి,డీన్లు, విభాగాధిపతులుఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు,ఆర్ అండ్ డి విభాగం కోఆర్డినేటర్లు మరియు విద్యార్థి వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎక్స్‌పో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా సమాజానికి అర్థవంతంగా దోహదపడే భవిష్యత్ ఆవిష్కరణలకు కూడా ప్రేరణనిచ్చిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం ముగింపు వేడుక బహుమతి పంపిణీతో ముగిసింది.ఇది వర్ధమాన సాంకేతిక నిపుణులకు ప్రేరణ ప్రేరణ యొక్క బాటను మిగిల్చింది.

# మదనపల్లె పట్టణ కీర్తిప్రతిష్టలు పెంచిన ఆర్.తేజశ్వని

- ప్రముఖుల సమక్షంలో ఘనసన్మానం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపి ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మదనపల్లె నేటి మనదేశమ్ ఇంఛార్జీ రుద్రయ్యగారి రామశేషు కుమార్తె రుద్రయ్యగారి తేజస్విని ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 1000 మార్కులకుగాను 989 మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచి సత్తాచాటింది.ఈ నేపథ్యంలో ఆదివారం బెంగళూరు రోడ్డులోని జీఆర్టీ పాఠశాల నందు అన్నమయ్య జిల్లా ట్రాఫిక్ డీఎస్పీ శ్రీనివాసులు నాయుడు,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ,ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,బిటి కళాశాల మాజీ కరస్పాండెంట్ మునిరత్నమయ్య,రాయల్ యూత్ సొసైటీ వ్యవస్థాపకులు రేగడి ప్రసాద్ కుమార్,మరసం లింగాల యుగంధర్ ఆచారి,ధనలక్ష్మీలు మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.తేజశ్వని క్రమశిక్షణ,పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులకు తల్లిదండ్రులకు,శ్రీచైతన్య కళాశాల యాజమాన్యానికి,పట్టణ ప్రజలకు ఎంతో గర్వకారణమన్నారు.ఇదే స్ఫూర్తితో ముమ్ముందు కష్టపడి చదివి ఈఏపిసెట్ నందు మంచి ర్యాంకు సాధించాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం తేజస్విని తల్లిదండ్రులు మా కుమార్తెకు చిన్నతనం నుండి చదువు అంటే ఎంతో మక్కువ అని,దీంతో మేము ఎంతగానో ప్రోత్సహించామన్నారు.మా కుమార్తె అత్యుత్తమ మార్కులు సాధించడానికి కారణమైన శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# విభ క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభించేందుకు హాజరుకావాలని మంత్రికి ఆహ్వాన పత్రిక




**రాయచోటి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఆదివారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈనెల 23వ తేదీ విభా క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీని తమ చేతుల మీదుగా ప్రారంభించాలని మంత్రివర్యులకు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈసందర్భంగామంత్రిమండిపల్లిరాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో విభా క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమని ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరవుతానని క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులకు మంత్రితెలిపారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, మేజర్ న్యూస్ :** ఈనెల 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, సోమవారం జరగబోయే ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి.. స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు.. జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆ ప్రకటనలో తెలిపారు.

# వైభవంగా మద్దెమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



**తంబళ్లపల్లె.మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి లో వెలసిన పురాతన మద్దెమ్మ ఆలయంలో ఆలయ స్థాపకులు రవి కుమార్, ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా వార్షికోత్సవం నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆలయంలో ప్రధాన అర్చకుడు అమర్నాథ్ ఆధ్వర్యంలో మద్యం మా తల్లికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అదేవిధంగా రవికుమార్, ప్రసన్న కుమార్ దంపతులు, కుటుంబసభ్యులచేవాస్తుపూజ,వాస్తుశాంతి,కళశపూజ,హెూమం కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం మద్దెమ్మ తల్లికి మహా కుంభాభిషేకం, ఆదిదేవత, ప్రతి దేవత పూజా కార్యక్రమాలు తోబాటు భజన కార్యక్రమాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో బాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో చౌడ సముద్రం శేఖర్ గుప్తా, గంగిరెడ్డిపల్లి, చౌడ సముద్రం పంచాయతీలోని వందలాదిగా భక్తులు హాజరై మద్దెమ్మ దేవత కు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని ఎస్సీ కులానికి చెందిన లబ్ధిదారులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసే రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎస్సీ రుణాలకు ఈనెల 14వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు అర్హులైన లబ్ధిదారులు ఏపీఓబి ఎం ఎం ఎస్ వెబ్సైట్ నందు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మండలం ఎస్సి లబ్ధిదారులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాన్ని పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిన అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ

**-జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్**

**-వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని అభినందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి,మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాలలో అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిందని ఆ శాఖ జిల్లా అధికారి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని అభినందించారు. 2024-25 సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది. ఈ ఫలితాలలో అన్నమయ్య జిల్లాలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న హాస్టల్లో ఉండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుకునే విద్యార్థుల పాస్ పర్సంటేజ్ లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సంపాదించినట్లుగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం పరీక్షలను 221 మంది రాయగా 138(62.4%) మంది పాసయ్యారని రెండవ సంవత్సరం పరీక్షలను 167 మంది రాయగా 141 మంది (84.4%) పాసయ్యారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాలలో అన్నమయ్య జిల్లా మొదటి స్థానం సంపాదించడంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ల పాత్ర కీలకమని వారి సహాయ సహకారాలతోనే ఈ విజయం సాధించగలిగామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడే హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులు మంచి విజయం సాధించారని, ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

## కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవ సంఘం



**రాజంపేట మేజర్ న్యూస్:** కె.వి.యు.యాస్.యాస్.యాస్. తరపున ఆదివారం రాజంపేట డివిజన్ ఆఫీసు ప్రాంగణంలో చల్లని. మజ్జిగ చల్లని నీరును రాజంపేట ప్రజలకు మరియు రహదారి బాటసారులకు పంపిణీ చెయ్యి కార్యక్రమంలో భాగంగా 12వ రోజు రాజంపేట సౌత్ సెక్షన్ నుండి యాస్. షఫీ, ఏఈ ఈశ్వరయ్య, ఎల్ఐ.పి చంద్రశేఖర్ రాజు, ఎల్ఎంవై జయ రామయ్య, ఎల్ఎంకె నవాజ్, బి రామ్మూర్తి నాయక్, చంద్రవదన్ రెడ్డి, రాజేష్, సాయి నరేష్ నాయక్, మహమ్మద్ రఫీ, జేఎల్ఎంఎస్. రుక్మినమ్మ, శంకరయ్య సి వేణుగోపాల్ రెడ్డి,ఎస్పియం వై.సుదర్శన్, శ్రీపాదమరియు కె .వి.యు.యాస్.యాస్ కమిటీ సభ్యులు. ఈ శ్రీహరి ఎస్ వెంకటసుబ్బయ్య మజ్జిగ మరియు చల్లని నీరు పంపిణీ చేయడం జరిగినది. కమిటీ సభ్యులు తెలియజేశారు.

## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగమే పల్లెకి పోదాం

– బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్కాప్రగడ బాలజ్యోతి వెల్లడి

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని చిలకవారిపల్లిలో బిజెపి పార్టీ పిలుపు మేరకు పల్లెకి పోదాం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో వారివారి సమస్యలను చర్చించడం జరిగిందని బిజెపి మహిళా మోర్చా అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు లక్కాప్రగడ బాలజ్యోతి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులను కలసి వారితో చర్చించడం జరిగింది.వారి గ్రామంలో చుట్టుపక్కల పరిసరాలను దేవాలయాన్ని,అంగన్వాడి కేంద్రాన్ని స్వచ్ఛభారత్ లో భాగంగా శుభ్రం పరచడం జరిగింది.వారిగ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.అదేవిధంగా బిజెపి శ్రేణులు పల్లెకి పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.









## అంగరంగ వైభవం శ్రీ సీతారాముల కళ్యాణం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ లో గల అరవపల్లి నందు ఉన్న శ్రీ సీతారాముల ఆలయం నందు ఆదివారం సాయంకాలం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందలూరు మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయభాస్కర్ రెడ్డి హాజరై కళ్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం లో పాల్గొనడం సుకృతం అని అన్నారు. శ్రీ సీతారాముల జీవిత చరిత్ర జన్మదిన సమాజానికి దిక్చూసే లాంటిదని ఆయన అన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి రావడం జరిగింది. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మండలం కో సభ్యులు కరీముల్లా ఖాన్ (కలీం) , మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి లత లో జరిపించారు. పెద్ద సంఖ్యలో విచ్చేసినటువంటి భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ సోమవారం శ్రీ సీతారాముల వారి గ్రామోత్సవం ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమం అరవపల్లి గ్రామంలో స్వామివారి ఊరేగిపోతుందని భక్తులు, ప్రజలు ఈ గ్రామ ఉత్సవంలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షంలో కు పాత్రులు కాగలరని కోరుకున్నారు.






## అంగరంగ వైభవంగా శ్రీ శారద పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని శ్రీ శారద విద్యా మందిర్ 44వ మరియు ఆక్సఫర్డ్ ఒకటవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం పాఠశాల కరస్పాండెంట్ వాణి సనత్ కుమార్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయ చంద్రరెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పారిశ్రామిక వేత్త మంత్రి గిరిధర్ రెడ్డి అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్ ఎస్ ఇస్మాయిల్‌భాష విచ్చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, నాటికలు, పాఠశాల ప్రాంగణం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు విచ్చేసిన ప్రజలతో దద్దరిల్లింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యా బోధన, క్రమశిక్షణ నేర్పించాలని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ వాణి సనత్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలను 44 సంవత్సరాల పాటు నిరాడంబరంగా కొనసాగించినట్లు వారు తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాలను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యతోపాటు, ఆటపాటలు, యోగ, క్రీడలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశా లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



విద్యార్థులు విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రజల సహకారం బాగుందన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులు,ప్రజలకు పాఠశాల సిబ్బంది ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి జబర్దస్త్ టీం వినోద్, శాంతి, రమేష్, అప్పారావు చేసిన కార్యక్రమాలు చూపరులను అకట్టుకున్నాయి.మండలంలోని పలు గ్రామాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేశారు.

## అంబేద్కర్ సర్కిల్ లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించిన అధికారులు

### సూర్య దినపత్రిక వార్తకు స్పందన

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అపరిశుభ్రత పై వరుస కథనాలను సూర్యా దినపత్రిక ప్రచురిస్తున్న విషయం పాఠకులకు విధితమే అంబేద్కర్ సర్కిల్ లో ఎవరైతే మాకేంటి అపరిశుభ్రత పై నిర్లక్ష్యంగా అధికారులు వార్త ప్రచురితమైనది వెంటనే స్పందించిన అధికారులు ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు తక్షణమే స్పందించిన ఆ గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి కిఅంబేద్కర్ సర్కిల్ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే సూర్య దినపత్రిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ముందంజలో ఉందని సూర్య దినపత్రిక కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

